1st Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

# షణ్ముఖ వెలుగు
SHANMUKHAVELUGU

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 207 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 23 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 207 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 23 June 2025 PAGES : 8 PRICE : 3/-

## అమెరికాకు శాశ్వత గాయం ఖాయం ఇరాన్ విదేశాంగ మంత్రి



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**

తమ దేశంలోని అణుస్థావరాలపై అమెరికా చేసిన దాడులను ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి తీవ్రంగా ఖండించారు. ఇక అగ్రరాజ్యానికి శాశ్వత గాయం ఖాయమైందని వ్యాఖ్యానించారు. ఆ దేశం తన చర్యలతో అంతర్జాతీయ చట్టాలను, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని ఉల్లంఘించిందని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా -మిగతా 2లో

## ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయం: మంత్రి శ్రీధర్‌బాబు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 22)**

అందరి సహకారంతో అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా నిలుస్తోందని మంత్రులు వ్యాఖ్యానించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయంపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. -మిగతా 2లో

## నెల్లూరు వీఆర్ హైస్కూలు పునరుద్ధరణ... మంత్రి నారా లోకేశ్ స్పందన

రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన పాఠశాల పునరుద్ధరణ

డిజిటల్, ఆధునిక హంగులతో స్కూల్‌కు కొత్త రూపు

గతంలో మూతపడిన స్కూల్‌లో ఇప్పుడు అడ్మిషన్లు పూర్తి

ఏపీ మోడల్ విద్యకు 'నారాయణ మాస్టారు' సహకారం

అభినందనీయమన్న లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 22)**

నెల్లూరు నగరంలో రెండున్నర శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వెంకటగిరి రాజా వారి (విఆర్) ఉన్నత పాఠశాలను పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరి నారాయణను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా తన స్పందనను తెలియజేశారు.

మంత్రి నారాయణ ఎంతో పట్టుదలతో, ఆయన విద్యాభ్యాసం చేసిన పాఠశాలను పూర్తిస్థాయిలో డిజిటల్ మయం చేసి, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారని లోకేశ్ ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ లోపాలతో మూసివేసిన ఈ చారిత్రక పాఠశాలలో ప్రస్తుతం అడ్మిషన్లు పూర్తయ్యాయని బోర్డు పెట్టే పరిస్థితి రావడం నిజంగా గొప్ప మార్పునకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇది విద్యాభివృద్ధి పట్ల ప్రస్తుత ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని అన్నారు. -మిగతా 2లో

## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే: సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

సింధూ నదీ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఉండదని అమిత్ షా స్పష్టం

పాకిస్థాన్ ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ

పాక్‌కు వెళ్లే నీటిని కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు మళ్లిస్తామని వెల్లడి



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**

సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లూ అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై -మిగతా 2లో

# యోగాను ఒలింపిక్స్‌లో చేర్చాలి

- ప్రధానికి సీఎం చంద్రబాబు వినతి
- మోదీ కృషి వల్లే యోగాకు అంతర్జాతీయ గుర్తింపు
- చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర నిర్వహించాం
- అంతర్జాతీయ యోగా డేలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 22)**

ఈనాడు, విశాఖపట్నం: ఒలింపిక్స్, ఆసియా, కామన్వెల్త్ క్రీడల్లో యోగాను చేర్చేలా ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. 'ప్రధాని దార్శనికత, గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహించడం వల్ల అది ఇప్పుడు ఓ ఉద్యమంగా మారింది. యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించడమే కాకుండా, వివిధ దేశాల్లో ఆచరిస్తున్నారు. ఇప్పుడు యోగాలో పోటీలు నిర్వహించే దశ వచ్చింది. సెప్టెంబరులో యోగా సూపర్‌లీగ్ ప్రారంభమవుతుండటం సంతోషంగా ఉంది. చరిత్ర సృష్టించాలన్నా, రికార్డులు బ్రేక్ చేయాలన్నా అది మోదీకే సాధ్యం' అని ఆయన కొనియాడారు. శనివారం ఉదయం విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 28 కిలోమీటర్ల పొడవునా, లక్షల మందితో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో చంద్రబాబు మాట్లాడారు. 'యోగా మన జీవితంలో భాగం కావాలి. ప్రతి ఒక్కరూ రోజూ గంట సమయం యోగాకు కేటాయించాలి. దీన్నొక వ్యాయామంలా భావించకూడదు. వేగంగా పురోగమిస్తున్న డిజిటల్ యుగంలో లక్ష్యశుద్ధి, క్రమశిక్షణ, సృజనాత్మకతలను పెంచుకునేందుకు -మిగతా 2లో

## పరిమిత ఆప్షన్లే.. ఇరాన్ దారులు మూసుకుపోతున్నాయా?



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 22)**

ఇప్పటికే ఇజ్రాయెల దాడులతో బెంబేలెత్తుతున్న ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులకు దిగింది. కీలకమైన ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్ అణుకేంద్రాలపై బీ-2 స్పిరిట్ బాంబర్లతో విరుచుకుపడింది. ఈ తరుణంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్, అమెరికా మూకుమ్మడిగా దాడులకు దిగుతుండటంతో ఇరాన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ దాడులకు ప్రతీకారంగా పశ్చిమాసియాలోని అమెరికా పౌరులు, సైనిక సిబ్బందిని లక్ష్యంగా ఇరాన్ దాడులు నిర్వహించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. అసలు ఇరాన్ ప్రతీకారం తీర్చుకోవడానికి ఉన్న అవకాశాలేంటి?

**అమెరికా స్థావరాలపై దాడులు**

తమ దేశంలోని కీలకమైన అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన నేపథ్యంలో.. పశ్చిమాసియా ప్రాంతంలోని వివిధ అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులను ప్రయోగించే అవకాశం ఉంది. అంతేకాకుండా న్యూయార్క్, వాషింగ్టన్ లాంటి కీలక నగరాల్లో జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బాంబుదాడులకు పాల్పడే అవకాశముంది. ఈ మేరకు అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం అందించాయి. ఈ క్రమంలోని వివిధ ప్రార్థన స్థలాలు, జనసమూహాలు ఉన్న చోట అమెరికా భద్రతను కట్టుదిట్టం చేసింది.

**ఇజ్రాయెల్ తదుపరి లక్ష్యం ఐఆర్‌జీసీ**

ఇరాన్‌పై గత కొన్ని రోజులుగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నప్పటికీ.. దాని ప్రధాన లక్ష్యం అణుస్థావరాలను నేలమట్టం చేయడమే. అణు కార్యక్రమానికి సహకరిస్తున్న కీలక శాస్త్రవేత్తలు, మిలిటరీ ఉన్నతాధికారులు కూడా ఇజ్రాయెల్ హిట్‌లిస్టులో ఉన్నారు. ఇన్నాళ్లూ వారి లక్ష్యంగానే దాడులు జరిగాయి. అమెరికా కూడా ప్రత్యక్షదాడులకు దిగుతున్న తరుణంలో.. టెల్‌అవీవ్ తన లక్ష్యాన్ని విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరాన్ మిలటరీ, ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (%ఙప్రస్తు%) లక్ష్యంగా ఇకపై దాడులు ఉధృతమయ్యే అవకాశాలు -మిగతా 2లో

## అణు జలాంతర్గాముల స్థావరాన్ని సందర్శించిన ప్రధాని

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**

విశాఖ తీరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం అనంతరం ప్రధాని మోదీ.. రాంబిల్లిలోని ఐఎన్ఎస్ వర్షను సందర్శించినట్లు సమాచారం. యోగాంధ్రకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నేవీ అతిథి గృహంలో బస చేశారు. శనివారం ఉదయం యోగా వేడుకలు ముగిసిన తర్వాత 8.10 గంటలకు నేవీ అతిథి గృహానికి వెళ్లారు. అక్కడి నుంచి విశాఖకు 50 కి.మీ. దూరంలో అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి వద్ద ఉన్న నేవీ బేస్‌కు వెళ్లారు. మోదీ, అధికారులు రెండు హెలికాప్టర్లలో అక్కడకు చేరుకున్నట్లు తెలిసింది. దాదాపు 40 నిమిషాలు అక్కడే ఉండి ప్రాజెక్టును పరిశీలించినట్లు సమాచారం. ఆపరేషన్ సిందూర్ తర్వాత తూర్పు నౌకాదళ కీలక స్థావరాన్ని మోదీ పరిశీలించడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. రక్షణకు సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో నేవీ వర్గాలు ఈ విషయాన్ని -మిగతా 2లో



## నల్ల బర్లీ పొగాకు రైతులకు ఉపశమనం

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**

ఎంతో శ్రమకోర్చి పంట పండిస్తే కొనేవాళ్లు లేక కష్టాల్లో కూరుకుపోయిన నల్ల బర్లీ రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. మార్క్‌ఫెడ్ సాయంతో కొనేందుకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. ప్రధానంగా బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో నల్ల బర్లీ పెద్దఎత్తున సాగవుతోంది. గత రెండేళ్లుగా ధర బాగుండటంతో రైతులు ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో సాగు చేపట్టారు. 100 మిలియన్ కిలోల మేర ఉత్పత్తి అయింది. కంపెనీలు 20% లోపే కొనుగోలు చేయ దంతో రైతులు రోడ్డెక్కారు. దీంతో ప్రభుత్వం స్పందించి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించింది. 4 జిల్లాల పరిధి లో ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి తొలి దశలో 20 మిలియన్ కిలోల పొగాకు కొనాలని నిర్ణయించింది. వీటిలో 14.8 మిలియన్ కిలోలు -మిగతా 2లో

## విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలను అభివృద్ధి చేయడం నా బాధ్యత

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 22)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం నెల్లూరు వీఆర్ హైస్కూల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలసి మంత్రి నారాయణ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. చిన్నతనంలో తనకు విద్యాబుద్ధులు నేర్పించి, ఉన్నత స్థితికి కారణమైన వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌నుఅభివృద్ధి చేయటం కనీస బాధ్యతగా భావించానని తెలిపారు. ఇందుకు తన కుమార్తెలు ముందుకు వచ్చారని, పాఠశాల ఆధునికీకరణలో భాగం పంచుకున్నారన్నారని వివరించారు. పేద విద్యార్థులకు ప్రాధాన్యత ఇచ్చి వారికి ప్రవేశాలు కల్పించినట్టు చెప్పారు. అడ్మిషన్ల కోసం విపరీతమైన డిమాండ్ ఏర్పడిందన్నారు. -మిగతా 2లో



# యోగాను ఒలింపిక్స్‌లో చేర్చాలి

ఇదో శక్తిమంతమైన సాధనం. క్రమం తప్పక యోగా చేసినవారి జీవితాల్లో అద్భుతాలు జరుగుతాయి' అని చంద్రబాబు పేర్కొన్నారు. యోగా ద్వారా ప్రపంచశాంతికి, సంతోషకర జీవితానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

**మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం**

యోగా సాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందని చంద్రబాబు తెలిపారు. "ప్రధాని మోదీ ఐక్యరాజ్య సమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభింపజేసి, దాన్ని ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చేశారు. ఈ రోజు యోగా డేలో ప్రపంచవ్యాప్తంగా 175కు పైగా దేశాల్లో 12 లక్షల ప్రదేశాల్లో, 10 కోట్ల మంది పాల్గొంటున్నారు. జాతి, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా యోగా అందరి ఆమోదం పొందింది. శరీరం, మనసు, ఆత్మల అనుసంధానంతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, ఒత్తిడిని నివారించేందుకు, రోగ నిరోధకతను, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి యోగాకు మించిన సాధనం లేదు. ఆత్మశోధన, మానసిక ప్రశాంతతలకు ఎంతో ఉపకరిస్తుంది. హింసను తగ్గించి, శాంతిని ప్రేరేపిస్తుంది" అని తెలిపారు. ఏఐ సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు అందుబాటులోకి రావడం యోగా విస్తృతికి మరింత దోహదం చేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

**ఇటు జనసంద్రం.. అటు జలసంద్రం**

'ఒకవైపు బంగాళాఖాతం, మరోవైపు యోగా సాధకులు.. వెరసి, విశాఖపట్నం ఈ రోజు రెండు మహాసముద్రాలను చూసింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. యోగా డేలో పాల్గొనేందుకు స్వయంగా హాజరై ప్రేరణ ఇచ్చినందుకు ప్రధాని మోదీకి 'ఎక్స్'లో చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. 'ప్రధాని, లక్షల మంది యోగా సాధకులతో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నాను. యోగాంధ్ర విజయవంతమైంది. దీనికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**యోగాంధ్ర ట్రెండ్ సెట్టర్**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో నిర్వహించేందుకు అనుమతివ్వడంతోపాటు స్వయంగా ఇక్కడికి వచ్చి యోగా డేలో పాల్గొన్నందుకు ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. 'ప్రధాని విజన్‌తో స్ఫూర్తి పొంది రాష్ట్రంలో నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాం. ప్రజలు దీక్షగా, ఉద్యమంలా భాగస్వాములయ్యారు. యోగాంధ్ర ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. ప్రధాని నిర్దేశించిన వికసిత్ భారత్‌లో భాగంగా 2047 నాటికి ఐశ్వర్యం, ఆనందం, ఆరోగ్యంతో తులతూగే స్వర్ణాంధ్రగా ఏపీ రూపుదిద్దుకోవాలి' అని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ ప్రోత్సాహం వల్లే యోగా, ప్రకృతి చికిత్స, ఆయుర్వేదం, గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, ప్రకృతి వ్యవసాయం వంటివి పునరుద్ధరించడం సాధ్యమైందని గుర్తుచేశారు. "ప్రధాని మోదీ కేవలం ఆరోగ్యవంతమైన విశ్వసమాజం కోసమే కాకుండా, భూమిని ఆరోగ్యవంతమైన గ్రహంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే 'ఒకే నేల.. ఒకటే ఆరోగ్యం' అన్న నినాదంతో విశాఖలో ఒకే ప్రాంగణంలో 3 లక్షల మందికిపైగా, రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందితో నిర్వహించిన యోగా డే చరిత్రలో నిలిచిపోతుంది" అని ఆయన పేర్కొన్నారు. 'మోదీ విజన్‌తో స్ఫూర్తి పొంది రాష్ట్రంలో నెల రోజులపాటు యోగాంధ్ర ప్రచారం నిర్వహించాం. 1.44 లక్షల మంది శిక్షకులకు ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇచ్చాం. 1.40 లక్షలకుపైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది పాల్గొన్నారు. 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు ఇచ్చాం. శుక్రవారం 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం మనకు గర్వకారణం' అని చంద్రబాబు తెలిపారు.

# అమెరికాకు శాశ్వత గాయం ఖాయం: ఇరాన్ విదేశాంగ మంత్రి

మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా.. తన నేరపూరిత ప్రవర్తనతో తాము శాంతి యుతంగా ఏర్పాటు చేసుకుంటున్న అణుకేంద్రాలపై దాడులకు పాల్పడిందని మండిపడ్డారు. ఈ చర్యలతో అమెరికా శాశ్వత పరిణామాలను అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఇటువంటి నేరపూరిత ప్రవర్తన ఉన్న అగ్రరాజ్యంతో యూఎన్‌లోని సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అబ్బాస్ సూచించారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని కోరారు. యూఎన్ చార్టర్ ప్రకారం.. ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ భారీ స్థాయిలో ప్రతిదాడులకు సిద్ధమవుతోందని పేర్కొన్నారు. ఇరాన్‌లోని ఫోర్డ్, నతాంజ్, ఇస్ఫాహన్ అణుకేంద్రాలపై అమెరికా భీకర దాడులు చేసింది. యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. విజయవంతంగా దాడులు చేశామని పేర్కొన్న ఆయన.. ఇప్పుడు శాంతికి సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఇరాన్ మీడియా సంస్థ కూడా ఈ దాడులను ధ్రువీకరించింది. అమెరికా తమపై దాడులు చేసినందుక తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలు, పౌరులే లక్ష్యంగా దాడులు చేస్తామని పేర్కొంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా దాడులను

## మొదటిపేజీ తరువాయి

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అభినందించారు. అద్భుతమైన, ధర్మబద్ధమైన శక్తితో అగ్రరాజ్యం ఇరాన్‌లోని అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతమైనదని.. చరిత్రను మార్చేస్తుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయం: మంత్రి శ్రీధర్‌బాబు

విద్య, వైద్యం, వ్యవసాయమని, ఈ విషయంలో పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని మంత్రి శ్రీధర్‌బాబు తేల్చి చెప్పారు. వ్యవసాయానికి పెద్దపీట వేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లాలో ఒక్క గుంట కూడా బీడు భూమి లేకుండా సాగుచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు వివరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

# నెల్లూరు వీఆర్ హైస్కూలు పునరుద్ధరణ... మంత్రి నారా లోకేశ్ స్పందన

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆదర్శవంతమైన విద్యా వ్యవస్థను రూపొందించేందుకు గత ఏడాది కాలంగా తాను చేస్తున్న కృషికి, మంత్రి 'నారాయణ మాస్టారు' అందిస్తున్న సహకారం ఎంతో ప్రశంసనీయమని లోకేశ్ ఈ సందర్భంగా కొనియాడారు. విద్యారంగంలో నారాయణ గారి అనుభవం, మార్గనిర్దేశం రాష్ట్ర విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే: సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు.

భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. "ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

**పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

1960వ దశకంలో భారత్, పాకిస్థాన్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తర్వాత ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ దేశ నీటి సరఫరా వ్యవస్థ ప్రధానంగా సింధూ జలాలపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి వినియోగించే నీటిలో దాదాపు 80 శాతం ఈ ఒప్పందం ద్వారానే లభిస్తోంది. పాకిస్థాన్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 25 శాతం ఈ నదీ జలాల కారణంగానే వస్తుందంటే, భారత తాజా నిర్ణయం భవిష్యత్తులో ఆ దేశంపై ఎంతటి ప్రభావాన్ని చూపనుందో అర్థం చేసుకోవచ్చు.

# పరిమిత ఆప్షన్లే.. ఇరాన్ దారులు మూసుకుపోతున్నాయా?

ఉన్నట్లు అక్కడి మీడియా చెబుతోంది. ఈ నేపథ్యంలో ఓ వైపు ఆత్మరక్షణ చేసుకుంటూ, ప్రత్యర్థిపై పోరాడాల్సిన పరిస్థితులు ఇరాన్‌కు ఎదురయ్యాయి.

**ముసుగు సంస్థలను ఇరాన్ నిద్ర లేపేనా?**

ఇన్నాళ్లూ పెంచి పోషించిన హమాస్, హెజ్‌బొల్లా , హూతీలు, ఇరాక్‌లోని పలు మిలీషియా సంస్థలను ఇప్పుడు ఇరాన్ ఉపయోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లెబనాన్, ఇరాక్, యెమెన్ భూ భాగాల నుంచి ఇజ్రాయెల్‌పైకి దాడులు చేసేందుకు ఉగ్ర సంస్థలను ఇరాన్ వినియోగించుకోవచ్చు. అయితే, ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటికే హమాస్, హెజ్‌బొల్లా అగ్రనాయకత్వం తుడిచిపెట్టుకుపోయింది. మరోవైపు ఎర్ర సముద్రంలో జరిగిన అలజడులతో హూతీలను అమెరికా అణచివేసింది. దీనికి తోడు నాయకత్వ లేమితో ఆయా సంస్థల్లో అంతర్గత కుమ్ములాటలు చోటు చేసుకుంటున్నాయి. ఈ తరుణంలో వీరంతా ఇరాన్‌కు మద్దతుగా నిలుస్తారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే, హెజ్‌బొల్లా కీలక నేత షేక్ నయీం ఖాసీమ్ మాత్రం ఇరాన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఇటీవల ప్రకటించారు.

**రంగంలోకి చైనా, రష్యా?**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు ఏకపక్షంగా పోరు సాగిస్తున్న తరుణంలో.. చైనా, రష్యా పేర్లు తెరమీదకు వస్తున్నాయి. సైనికపరంగా ఈ రెండు దేశాలూ బలమైనవే. ఓవైపు సంయమనం పాటించాలని కోరుతున్నప్పటికీ.. పరోక్షంగా ఇరాన్‌కు మద్దతిస్తున్నాయి. అందుకు ఇటీవల ఆయా దేశాల నేతలు చేసిన వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి. ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధాన్ని ఆపే ప్రయత్నం చేయకుండా.. అగ్నిలో ఆజ్యం పోసినట్లు అమెరికా వ్యవహరిస్తోందని చైనా ఆరోపించింది. అంతేకాకుండా ఇజ్రాయెల్ శత్రువులను తగ్గించుకుంటే మంచిదని అధ్యక్షుడు జిన్‌పింగ్ హితవుపలికారు. మరోవైపు.. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో అమెరికా సైనిక జోక్యం చాలా ప్రమాదకరమని రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా హెచ్చరించారు. ఇరాన్‌లోని బుషెహర్ అణువిద్యుత్ కేంద్రంపై దాడి చేయడం సరికాదని ఇజ్రాయెల్‌ను కూడా రష్యా హెచ్చరించింది. అయితే.. ఈ దాడి పొరపాటున జరిగిందని ఇజ్రాయెల్ వివరణ ఇవ్వడంతో శాంతించింది. ఒక వేళ యుద్ధం తీవ్రత ఎక్కువైతే.. ఈ రెండు దేశాలు ఇరాన్‌కు తమ పూర్తి మద్దతిచ్చే అవకాశం ఉంది.

**ఇరాన్ అనూహ్య నిర్ణయం!**

ఒంటరైపోతున్న ఇరాన్ ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టేందుకు అనూహ్య నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రపంచ చమురు వాణిజ్యానికి జీవనాడి అయిన 'హార్మోజ్ జలసంధి'ని మూసివేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్ ..తదితర దేశాల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒకవంతు ఎల్‌ఎన్‌జీ కూడా ఇక్కడినుంచే వివిధ దేశాలకు చేరుతుంది. ఒకవేళ ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంటే ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు భగ్గుమంటాయి.ప్రస్తుతం ఇజ్రాయెల్,అమెరికా దేశాలు, ఇరాన్‌తో యుద్ధం చేస్తున్నప్పటికీ, దాని ప్రభావం కేవలం ఆ మూడు దేశాలకే పరిమితమవ్వడంలేదు. యావత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. ఒకవేళ రష్యా, చైనా కూడా ఇందులో భాగస్వాములైతే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాలి.

# అణు జలాంతర్గాముల స్థావరాన్ని సందర్శించిన ప్రధాని

ధ్రువీకరించడం లేదు. ఎందుకింత కీలకమంటే?: ఐఎన్ఎస్ వర్షను జలాంతర్గాముల కోసం నిర్మిస్తున్నారు. శత్రువుల కంటపడకుండా వాటిని రహస్యంగా దాచడానికి రష్యా, చైనా దేశాల తరహాలో భారత్ కూడా దీన్ని నిర్మిస్తోంది. 2014లో రాంబిల్లిలో ఈ స్థావరం నిర్మాణానికి అడుగులు పడ్డాయి. ఈ ప్రాజెక్టుకు తీరాన్ని ఆనుకుని 670 హెక్టార్ల అటవీ భూములు కేటాయించారు. రాంబిల్లికి సమీపంలోనే భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఉంది. ఐఎన్ఎస్ వర్షకు అవసరమైన సహకారమంతా ఇక్కడి నుంచే అందుతుంది. రాంబిల్లి స్థావరంలో అణు జలాంతర్గాముల నిర్మాణం, నిర్వహణ, బంకర్లు, సొరంగ వ్యవస్థలు, ఇన్నర్–అవుటర్ హార్బర్ వంటి సౌకర్యాలున్నాయి. 12 సబ్‌మెరైన్లను ఇక్కడ డాక్ చేసుకోవచ్చు. అత్యంత భద్రతతో ఏర్పాటు చేస్తున్న ఈ వ్యూహాత్మక స్థావరం బంగాళాఖాతం, ముఖ్యంగా హిందూ మహా సముద్ర ప్రాంతంలోని చైనా చర్యలపై నిఘా పెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు వచ్చే ఏడాదికి పూర్తయ్యే అవకాశాలున్నాయి.

# నల్ల బర్లీ పొగాకు రైతులకు ఉపశమనం

బాపట్ల జిల్లాలోనే సేకరించనున్నారు. రైతులు తమ వివరాలను గ్రామ వ్యవసాయాధికారి సాయంతో సీఎం యాప్‌లో నమోదు చేస్తే సమీప కొనుగోలు కేంద్రంలో అమ్మేందుకు అవకాశం కల్పిస్తారు. అత్యధిక నాణ్యత ఉన్న పొగాకు కిలోకు రూ.120, నాణ్యత లేని దానికి రూ.60 కనీస ధరగా ప్రకటించారు.మధ్యస్తంగా ఉన్న పొగాకుకు రూ.90 ధర నిర్ణయించారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

# పర్యావరణ సైక్లిస్ట్‌కు చీఫ్ విప్ జీవీ రూ.10వేల సాయం




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 22)**

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్‌పై ప్రపంచ పర్యటన చేస్తున్న తమిళనాడుకు చెందిన సైక్లిస్ట్ ముత్తు సెల్వన్‌కు ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. పర్యావరణం కోసం కృషి చేస్తున్న ఇలాంటి వ్యక్తులు సమాజానికి, మరీ ముఖ్యంగా యువతకు ఎంతో ఆదర్శమన్నారు. కొయంబత్తూరు నుంచి మొదలు పెట్టిన తన యాత్రలో భాగంగా ఆదివారం వినుకొండకు చేరుకున్నాడు ముత్తు సెల్వన్. ఈ సందర్భంగా అతడికి స్వాగతం పలికి, సాయం అందించారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ముత్తుసెల్వన్ చేస్తున్న కృషి మరెంతో మందికి మార్గదర్శనం కూడా అన్నారు. పర్యావరణం కోసం ప్రతి చిన్న ప్రయత్నం కూడా గొప్ప మార్పుని తీసుకు ని వస్తుందని అభిప్రాయ పడ్డారు. అలానే ముత్తుసెల్వన్ సైకిల్ యాత్ర ప్రజల్లో చైతన్యం తెస్తూ, భూమిని కాపాడేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. సైకిల్ యాత్ర ద్వారా కార్బన్ ఉద్గారాలు తగ్గించి, పర్యావరణ సమతుల్యతను ప్రోత్సహిస్తున్నందుకు అతడి ప్రత్యేకంగా అభినందిస్తు న్నా అన్నారు. మన భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తించాలని పిలుపునిచ్చారు. ముత్తుసెల్వన్ మాట్లాడుతూ గిన్నీస్ రికార్డు సాధన కోసం 1,111 రోజుల పాటు 5 దేశాల్లో 34,300 కి.మీ యాత్ర సాగిస్తున్నట్లు చెప్పారు. 2021 డిసెంబరు 21న ప్రారంభించి నేపాల్, బంగ్లాదేశ్, వియత్నాం, థాయ్ లాండ్, బ్యాంకాక్, మయన్మార్ లో పర్యటించానని, వచ్చే ఏడాది డిసెంబర్ 21న దిల్లీలోని ఇండియా గేట్ వద్ద ముగించనున్నట్లు సెల్వన్ తెలిపారు. పర్యటనలో భాగంగా పది లక్షల మొక్కలు నాటిస్తున్నట్లు చెప్పారు. సైకిల్ చుట్టూ పర్యటన వివరాలు తెలిపే బోర్డులు, జాతీయ జెండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ముత్తు సెల్వన్ నరసరావుపేట వైపు యాత్ర సాగించారు.

# రైతుల ఉద్యమానికి సహకరించాలి

## భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌ను కోరిన కర్రేడు గ్రామ రైతులు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 22)**



ఆదివారం పుంగనూరులో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌ని కలిసి రైతుల ఉద్యమానికి సహకరించాలని కర్రేడు గ్రామ రైతులు కోరారు. దానికి స్పందించిన రామచంద్ర యాదవ్ రైతుల ఉద్యమానికి తన పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని ఈనెల 29వ తేదీన జరగబోవు నిరసన దీక్షకు తను హాజరవుతానని హామీ ఇచ్చారని రైతులు ఒక ప్రకటనలో తెలిపారు బలవంతంగా రైతులకు ప్రజలకు వ్యతిరేకంగా భూసేకరణ చేసి భారీ పరిశ్రమలకు రైతుల భూములు ఏ విధంగా ఇస్తారని మేము ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం వెంటనే తన ఆలోచనలు మార్చుకొని నిరుపయోగంగా ఉన్న భూములలో పరిశ్రమలు ఏర్పాటు



చేసుకోవాలి తప్ప పచ్చని పంట పొలాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఏ చట్టం చెప్పలేదని తెలిపారు. రైతులు ఈనెల 29వ తేదీనాడు ర్యాంపు వద్ద జరగబోవు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులు ఒక ప్రకటనలో తెలిపారు రామచంద్ర యాదవ్‌ను కలిసిన రైతులు బత్తుల రమణారెడ్డి, బీసీ నాయకులు మిరియం శ్రీనివాసులు, కత్తి బాలకోటయ్య, నాలం సుబ్బారావు, మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ కృష్ణారావు, గొల్ల పోతు నాంచార్లు, కాటం రెడ్డయ్య, చింతం వెంకటరెడ్డి ,చౌటూరి మాధవ నల్లపురెడ్డి ,వరద రెడ్డి ,దాసూరి వెంక రెడ్డి, ఆల్ సూరి కృష్ణారెడ్డి, నక్క రమేష్ ,బొడ్డు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం



## నేడు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా డీవీఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 22)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంకొల్లు మండల కేంద్రంలో డి.వి.ఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని తెలిపారు. వీడియో కెమెరాలు, సెల్ ఫోన్లను అనుమతించబడవన్నారు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## ప్రకాశంజిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు రూ. 25 లక్షలు స్కాలర్ షిప్‌లు అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 22)

ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని వంద మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25 వేలు వంతున స్కాలర్షిప్లను అందజేశారు. ఒంగోలులోని సాయి ఐటిఐ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు హాజరయ్యారు. విద్యార్థులకు స్కాలర్షిప్పులను దామచర్ల చేతుల మీదుగా అందజేశారు, కామని విజయ్ కుమార్, కామని బాల మురళి సోదరులు వారి వ్యాపారానికి సంబంధించి సి ఎస్ ఆర్ నిధుల నుండి పది లక్షల రూపాయలను, భగీరథ కెమికల్ సదినేత లింగమనేని వెంకట్రామయ్య లక్ష 50 వేల రూపాయలను మనం అంజయ్య మరో 50 వేల రూపాయలు, గొట్టిపాటి ఆంజనేయస్వామి 50 వేల రూపాయలు, గుమ్మల్ల సురేష్ బాబు 25 వేల రూపాయలు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం విరాళంగా అందజేశారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు 20 మంది కమ్మ విద్యార్థిని విద్యార్థులకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవ సంఘం ఉమ్మడి భాగస్వామ్యంతో ఉచిత విద్య, వసతిసౌకర్యం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం భాగస్వామ్యంగా ఐదు లక్షల 50 వేల రూపాయలను దామచర్ల జనార్దన్ రావు చేతుల మీదుగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, గూడూరి సత్యనారాయణ, ప్రముఖ సినీ నటులు ప్రకాశం జిల్లా వాసి కోట ఆది, సూరపనేని స్వరూప రాణి, మందలపు జగదీష్, గుమ్మడి రామకృష్ణ, ఆనుమోలు వెంకయ్య చౌదరి, పి డి సి సి బ్యాంక్ చైర్మన్, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంగం వ్యవస్థాపక అధ్యక్షులు కామేపల్లి సీతారామయ్య,, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కన్వీనర్ కాట్రాగడ్డ రఘు, అబ్బూరి నవీన్, పావులూరి బాపయ్య చౌదరి, కంచర్ల వెంకటనారాయణ, గాడ్లపాటి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధులు రావుల పద్మజ, కోటపాటి కాశి రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు వడ్డెపూడి వెంకట సుజాత, యూత్ అధ్యక్షులు దుగ్గినేని వెంకటరావు, అంగలకుర్తి నరసింహారావు, గోగినేని శ్రీను, నంబూరి శ్రీరాములు, విద్యాసంస్థల అధినేత శ్రీ ప్రతిభ వెంకటేశ్వర్లు, శ్రీ హర్షిణి విద్యా సంస్థలు అధినేత గోరంట్ల రవికుమార్, విద్యా సంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు గోగినేని కిషోర్, పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), బోడపాటి వెంకట్, గోగినేని రామారావు, కనక మేడల శ్రీనివాస చక్రవర్తి, సూరపనేని వెంకట కృష్ణారావు, కోట్ల రాధాకృష్ణమూర్తి, ఆర్ 24 ఛానల్ అధినేత మండవ రమ, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం...ఉత్తిదే!

### కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు
### అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు
### బయల్పడ్డ భూగర్భ జలాలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 22)

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్న కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలు పేపర్లకే పరిమితమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ అధికారులు ఇసుక అక్రమ రవాణాదారులతో కుమ్మక్కు అయిన ఫలితంగా పచ్చని పంటపోలాల మద్య ఇసుక క్వారీలు ఏర్పడ్డాయి. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ వేటపాలెం రెవిన్యూ సర్వే నెంబరు 22/2 విస్తీర్ణం య.04.15 సెంట్లు భూమిలో ఇసుక తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం రెవిన్యూ, మైనింగ్ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చినా స్పందించే పరిస్థితి కనిపించడం లేదు. ఇసుక అక్రమ తవ్వకాలు వలన భూగర్భ జలాలు సైతం బయల్పడ్డాయి. గతంలో కంటే మూడింతలు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి.గత ఫిబ్రవరి 22న ఇదే ప్రదేశంలో ఇసుక తవ్వకాలు జరుపుతున్న విషయమై రెవిన్యూ, మైనింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదుచేయడంతో జిల్లా మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సహకారంతో జరిపిన తనిఖీలలో 388 క్యూబిక్ మీటర్లు ఇసుక అక్రమ తవ్వకం జరిపి రవాణా చేసినట్లు గుర్తించారు. అక్రమ రవాణా దారు ఆనంద్ వాంగ్మూలం నమోదు చేసిన మైనింగ్ అధికారులు భూమి యజమానికి, లీజుదారునికి (తరువాయి 4లో...)

## ప్రయాణీకుల సౌకర్యార్థం బల్లల ఏర్పాటు

### రూ.35 వేలు వెచ్చించి 10 సిమెంటు బల్లలు అందించిన దాత కొండవీటి కాంతారావు
### కాంతారావును అభినందించిన కమిషనర్ నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 22)

పొదిలి నగరపంచాయతీ పరిధిలోని పెద్ద బస్టాండ్ సెంటర్‌లో ఈ మధ్యనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ప్రయాణీకుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగింది. నిన్నటి వరకు అక్కడ కూర్చునేందుకు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన పొదిలి పట్టణానికి చెందిన దాత కొండవీటి కాంతారావు తన సొంత ఖర్చులతో రూ.35 వేలు వెచ్చించి 10 సిమెంటు బల్లలను బస్ షెల్టర్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ బల్లలను కాంతారావు తన తల్లిదండ్రులు కొండవేటి వెంకట సుబ్బయ్య, అనంత రామలక్ష్మమ్మల జ్ఞాపకార్థం నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కాంతారావు ధాతృత్వాన్ని అభినందించారు. దాతలు ముందుకు వస్తే ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. (తరువాయి 4లో...)







## 24న వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు రాక

### జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఏపీసీసీ చీఫ్
### జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి నాంది పలకనున్న సమావేశం
### మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 22)

ఈ నెల 24వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు రానున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా షర్మిల రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 24వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు నెల్లూరు నుండి ప్రకాశం జిల్లా పర్యటనకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమె రాకను పురస్కరించుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఒంగోలు గుంటూరు రోడ్డులోని పీఏజీ కన్వెన్షన్ హాల్ లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి, అలాగే ఇతర రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పార్టీ సంస్థ గత నిర్మాణం పై విస్తృ స్థాయిలో చర్చ నిర్దేశం చేస్తారని రాష్ట్ర రాజకీయాలు దేశ రాజకీయాలు పై రాష్ట్ర రాజకీయాలకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా షర్మిలారెడ్డి దిశ నిర్దేశం చేస్తారని, రాష్ట్ర రాజకీయాలు, దేశ రాజకీయాలపై వారు మాట్లాడతారని సైదా తెలిపారు. జిల్లాలో వివిధ ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు భవిష్యత్తులో సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించనునట్లు సైదా తెలిపారు. ఈ సమావేశంలో కొండేపి, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గం సమన్వయకర్తలు శ్రీపతి సతీష్, దేవరపల్లి సుబ్బారెడ్డి, కైపు వెంకట కృష్ణారెడ్డిలు మాట్లాడు తూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. (తరువాయి 4లో...)






# ప్రకాశంజిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు రూ. 25 లక్షలు స్కాలర్ షిప్‌లు అందజేత
















## తండ్రికొడుకుల పేరున చర్చికి ఏసీ, డీఫ్రిజర్ అందజేసిన బోడయ్య సోదరులు

(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 22)

కంభం పట్టణ సర్పంచ్ పల్నాటి బోడయ్య సోదరులు చనిపోయిన తండ్రి పల్నాటి చెత్తయ్య, కుమారుడు రాంప్రసాద్ పేరున స్థానిక ఎస్‌పిజి పాలెం చర్చికి ఏసీ, డిఫ్రిజర్ అందజేశారు. అనంతరం సర్పంచ్ బోడయ్య, తన సోదరుడు కలిసి చర్చిలో చనిపోయిన వారి ఆత్మలు శాంతిచేకురేలా ప్రార్థన చేశారు. చర్చి పెద్దలు సర్పంచ్ బోడయ్య, తన సోదరుడితో కలిసి మాట్లాడుతూ చనిపోయిన వారిపేరున ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం వలన చనిపోయిన వారి ఆత్మలు శాంతిచేకూరుతాయని ఇలాంటి ఏసీ , డి ఫ్రిజర్లు చనిపోయిన వారికి అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ , చర్చి పెద్దలు అందరూ కలిసి ప్రార్థన చేశారు.

## పోలక వెంకటలక్ష్మీ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 22)

కనిగిరి టౌన్ కొత్తూరులో నివాసం ఉంటున్న పోలక చెంచురెడ్డి సతీమణి పోలక వెంకటలక్ష్మీ రాత్రి మాచవరం వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం కనిగిరి ప్రభుత్వ హాస్పిటల్ నందు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వైసీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పోలక వెంకట లక్ష్మీ పవిత్ర ఆత్మకు శాంతికి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం...ఉత్తిదే!




షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, విచారణ అనంతరం ఫెనాల్టీలు విధిస్తామని తెలిపినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ప్రస్తుతం మండలంలో ఆవుల అశోక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాదారులతో లాలూచి పడి అధికార దుర్వినియోగానికి



# యోగా డే కాదు

## ఎస్సీ, ఎస్టీ, బిసిల వెల్ఫేర్ డే జరపండి
## ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలి
## నీలం డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 22)

యోగ డేలు కాదు ఎస్సీ, ఎస్టీ, బీసీల వెల్ఫేర్ డే జరపాలని ఏడాది పాలన ముగించుకున్న కూటమి ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి పాతరేసి వందల కోట్ల ప్రజాధనం యోగాంధ్ర పేరుతో ఖర్చు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఆరు నెలలకు ఒకసారి జరగవలసిన ఎస్సీ ,ఎస్టీ, స్టేట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఒక్కసారి కూడా జరపలేదన్నారు. పూర్వపు తెలుగుదేశం ప్రభుత్వంలో ఆమోదించిన జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలను అమలు చేయకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. ప్రతినెల 30వ తేదీన మండల స్థాయిలో జరగాల్సిన సివిల్ రైట్స్ డే రాష్ట్రంలో ఎక్కడ జరగటం లేదన్నారు. సాక్షాత్తు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లాలోనే ఏడాదిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగవలసిన జిల్లాస్థాయి ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం ఒక్కసారి కూడా జరగలేదన్నారు. నక్సలైట్లతో ప్రభుత్వ చర్చలు సందర్భంగా అప్పటి ప్రభుత్వం దళితుల భూ సమస్యలపై అంగీకరించిన కోనేరు రంగారావు కమిటీ జీవోలు అమలుకు జిల్లా స్థాయిలో డిప్యూటీ కలెక్టర్ ఉన్న ఒక్క దళితుని భూమి ఫిర్యాదు కూడా పరిష్కరించడం లేదన్నారు.

గత ప్రభుత్వం అమలు చేయని ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లను పునరుద్ధరిస్తామని చెప్పి ఆయా కార్పొరేషన్లకు చైర్మన్ లను సభ్యులను నియమించింది కానీ ఎస్సీ కార్పొరేషన్ కు కేటాయించిన 431 కోట్ల రూపాయలలో కూడా ఒక్క రూపాయి కూడా ఎస్సీలకు ఇవ్వలేదన్నారు. బీసీల తో పాటు కాపులకు కూడా ఏప్రిల్ 11 పూలే జయంతి సందర్భంగా లోన్ల ఈవెంట్ ప్రారంభించి పబ్లిసిటీ స్టంట్ గానే మార్చి కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలను కూడా నిలిపివేసిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 25-26 లో ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఆన్లైన్ విడుదల చేసి అలివిమాలిన నిబంధనలతో కాబూలీ వాళ్ళ లాగా కూటమి ప్రభుత్వం ప్రైవేట్ ఫైనాన్సుల కంటే ఘోరంగా నిబంధనలు పెట్టిందన్నారు. దళితుల నుండి నిరసనలు రావడంతో అవి కూడా రూల్స్ మారుస్తామని నిలిపివేశారన్నారు.

రామాయపట్నంలో కోర్టు కోసం భూముల సేకరణ కనిగిరి ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి పేరిట భూములు తీసుకుంటున్న ప్రభుత్వం శతాబ్దాలుగా కనీస స్మశానాలు లేని దళితులకు స్మశానాలకు ప్రభుత్వ భూములు కూడా కేటాయించడం లేదన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీల కులాంతర వివాహాలకు కూడా నిధులు కేటాయించకపోవడం కూటమి ప్రభుత్వం సనాతన ధర్మ అమలులో రహస్య ఎజెండా లాగా ఉందన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 పని దినాలు కల్పించాలని పనిచేసిన దినాలకు కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని సుప్రీంకోర్టు చెబితే రాష్ట్రంలో కూలీల కార్మికుల పనిచేసే గంటలను పెంచడం యోగాంధ్రలో భాగమేనన్నారు. ప్రతినెల 1వ తేదీన భూస్వాములు వ్యాపారవేత్తలైన కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు జీతాలు ఇతర అలవెన్సులు తీసుకుంటూ ఎస్సీ ఎస్టీలకు వచ్చిన అట్రాసిటీ రిలీఫ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల నిధులు తల్లికి వందనం లాంటి పథకాలకు మళ్లించడం సనాతన యోగాంధ్రాకు దర్పణమని నీలం నాగేంద్రరావు కూటమి ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆర్థిక అణిచివేత పై సంక్షేమ వ్యతిరేకతపై ధ్వజమెత్తారు.

# ప్రయాణీకుల సౌకర్యార్థం బల్లల ఏర్పాటు



## 24న వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు రాక

ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ కూడలి నుండి రామ్ నగర్ ,నెల్లూరు బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, చర్చి సెంటర్, మిరియాల పాలెం సెంటర్, ట్రంక్ రోడ్, మస్తాన్ దర్గా సెంటర్, బాపూజీ కాంప్లెక్స్, అద్దంకి బస్టాండ్ మీదుగా, గుంటూరు రోడ్డులోని పీఏజీ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చర్చి సెంటర్లోని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేస్తారని ఆయన తెలిపారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ విభాగాలు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, టంగుటూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు స్థలాల్లో ఆక్రమణల తొలగింపు












**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 22)**
పొదిలి నగరపంచాయతీ పరిధిలోని వక్ఫ్‌బోర్డు స్థలాల్లో ఆక్రమణలను నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి జెసిబిల సహాయంతో ఆదివారం తొలగించారు. ఎంతో విలువైన వక్ఫ్ బోర్డు ల్యాండ్‌ను కొందరు అక్రమార్కులు అక్రమంగా రోడ్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజలను మభ్యపెట్టి 3 సెంట్ల స్థలం కేవలం రూ.20,000కు విక్రయిస్తుండడం జరుగుతుందని కమిషనర్ దృష్టికి వెళ్ళింది. శనివారం సోషల్ మీడియా వేదికగా వాట్స్‌ప్ గ్రూపుల్లో సైతం వక్ఫ్ బోర్డు స్థలాల ఆక్రమణలై కథనాలు వచ్చాయి. స్పందించిన కమిషనర్ అక్రమంగా వేసిన రోడ్డును చెరిపి, అక్రమ కట్టడాలను కూల్చి వేసారు. ఎవరైతే రోడ్డును అక్రమంగా నిర్మించారో సదరు వ్యక్తి కి సంబంధిత వక్ఫ్ బోర్డు సభ్యులే రోడ్డు వేసుకోమన్నారని చెప్పడం జరిగింది. అలాగే వక్ఫ్ బోర్డు వారే ఆక్రమణదారుని వద్ద నుంచి రూ.92,000లు తీసుకొని రసీదు ఇవ్వడం మరో విశేషం. ఇది చాలదనట్టుగా దర్గాగా సర్వే నెంబర్ 820 అని రసీదు మీద రాశి ఇవ్వడం విడ్డూరంగా వుంది. పురపాలక సంఘంలో ఎక్కడైనా సరే ప్రభుత్వ భూములు ఏవైనా సరే ఆక్రమిస్తే ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. వక్ఫ్ బోర్డు భూములను అడ్డుపెట్టుకొని చేస్తున్న, జరుగుతున్న అక్రమాల గురించి వక్ఫ్ బోర్డు చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్‌కి నివేదిక రూపంలో అందించి సంబంధిత అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కనిగిరిలో కరపత్రాలు విడుదల చేసిన దళిత ప్రజా సంఘాలు

## 28న చలో తెనాలి సదస్సును విజయవంతం చేయాలి - దళిత నేతల విజ్ఞప్తి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 22)**
తెనాలిలో దళిత యువకులపై తాలిబన్ పోలీస్ దాడిని నిరసిస్తూ ఈనెల 28వ తేదీన చలో తెనాలి పిలుపునిస్తున్నట్లు ఆదివారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చలో తెనాలి కరపత్రాలు విడుదల చేశారు. దళిత నాయకులు ఈ నెల 28న చలో తెనాలి సభను విజయవంతం చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ తెనాలిలో పోలీసు అధికారులు ప్రోత్సాహంతో కొంతమంది పోలీసులు గంజాయి వ్యాపారం చేస్తున్నారని అందుకు చెడు వ్యసనాలకు గురి అయిన కొంతమందిని వాడుకుంటూ పోలీస్ మామూళు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే రెండు నెలల క్రితం తెనాలి అయితనగర్లో అంబేద్కర్ విగ్రహం తొలగించే విషయంలో పోలీస్ అధికారులకు స్థానిక దళితులకు మధ్య వివాదం ఉందన్నారు. తెనాలి స్థానిక శాసనసభ్యుడు మరియు మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రోత్బలంతోనే తెనాలి దళిత యువకులపై గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు దళిత యువకులపై 2 టౌన్ సీఐ రాములు నాయక్ 3 టౌన్ సీఐ రమేష్ బాబు లు దాడి చేశారన్నారు. నేరం చేస్తే కేసులు పెట్టి కోర్టులో శిక్షలు వేయించాలి కానీ పోలీసులకు కొట్టే అధికారం లేదన్నారు. తాలిబన్ల తరహా ఆటవిక దాడులు రాజ్యాంగ రక్షకులైన పోలీసు అధికారులు చేయటం చట్ట విరుద్ధమన్నారు. పోలీసులు కొడితే తప్పేముంది అన్న హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చట్టానికి రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చీఫ్ ఇంటెలిజెన్సీగా ఆఫీసర్గా పనిచేసిన ఏబి వెంకటేశ్వరరావు కూడా పోలీసులు పబ్లిక్ ప్లేస్ లో కొట్టడం నేరమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని మాట్లాడిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకోవాలన్నారు. తెనాలి యువకుల పోలీసు దాస్తీకంపై సమగ్ర విచారణ చేసేందుకు సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలని సమావేశం డిమాండ్ చేసింది. అలాగే గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను సస్పెండ్ చేయాలని తెనాలి సిఐలు రాములు నాయక్ రమేష్ బాబులను ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని ఒంగోలులో గంజాయి బ్యాచ్ ఒకరినొకరు కొట్టుకొని మూత్రం పోసుకున్న ఘటనలో సంబంధంలేని ఒంగోలు తాలూకా సిఐ రాంబాబు ఎస్ఐలను ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. కానీ తెనాలిలో దళిత యువకులపై బహిరంగ దాడి చేసిన ఖాకి కిరాతకులను మాత్రం సస్పెండ్ చేయలేదన్నారు. హోం మంత్రి అనిత పై 23 కేసులు ఉన్నాయని ఆమె స్వయంగా చెప్పిందన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై కూడా రౌడీషీట్ ఉందన్నారు. ఒంగోలులో రౌడీ షీటర్ ముప్పవరపు వీరయ్య చౌదరి పాడీ మోసి పరామర్శించిన చంద్రబాబు నాయుడు తెనాలి యువకులను రౌడీలు అనడం హాస్యాస్పదమన్నారు. పై డిమాండ్ల సాధనకై తెనాలి దళిత మైనారిటీ యువకులపై పోలీసు దాస్తీకాన్ని నిరసిస్తూ ఈ నెల 28వ తేదీన చలో తెనాలి పిలుపును జయప్రదం చేయాలని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. మానవ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా జరుగుతున్న చలో తెనాలి కార్యక్ర`మానికి రాజకీయ పార్టీ నాయకులు, విప్లవ సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, మైనార్టీ సంఘాలు కలిసి రావా లని విజ్ఞప్తి చేస్తున్నాము. దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీ లం నాగేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘాల నాయకులు ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రావినూతల కోటయ్య మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు అధ్యక్షులు కోటపాటి రమణ జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటరత్నం పూలే సేవాసమితి వెంకటేశ్వర్లు, భాస్కర్, వెంకటయ్య ధర్మేందర్, మాల్యాద్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# అట్టహాసంగా షేక్ అన్వర్ హుస్సేన్ జన్మదిన వేడుక


## నిండు మనస్సుతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, జూన్ 22)**
మీడియా మిత్రులు షేక్ అన్వర్ హుస్సేన్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం రిలాక్స్ కేఫ్ నందు మిత్రులు, సన్నిహితుల మధ్య ఘనంగా జరిగాయి. మిత్రులు అన్వర్ హుస్సేన్ చేత కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆపదలో ఉండే వారికి ఆపద్బాంధవుడిగా సహాయం చేస్తూ మంచికి మారుపేరుగా నిలిచిన ప్రాణ మిత్రుడు అన్వర్ హుస్సేన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి మరెన్నో పుట్టినరోజు వేడుకలు సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ తనకు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఫేస్ బుక్‌ల ద్వారా నిండు మనస్సుతో ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క మిత్రుడికి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ వేడుకల్లో ఎంఎన్ రెడ్డి, గెల్లి చౌడేశ్వరరావు, లుంజల శేఖర్, దుర్గ, బాలకృష్ణ, రిలాక్స్ కేఫ్ అధినేత కొమ్మసాని లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తుల బదిలీలపై అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ వెంకటమురళి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 22)**
జిల్లాలో ఉద్యోగస్తుల బదిలీల గురించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు స్ప్రెడ్ చేస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించారు. కొత్తగా ఏర్పాటైన , వెనుకబడిన బాపట్ల జిల్లాను దృష్టిలో పెట్టుకుని వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న వైద్యులను కొన్నిచోట్ల రిలివ్ చేయలేదన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న వారి స్థానానికి నూతన వైద్యులు చేరే వరకు విధులు నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు లేకపోతే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో కొన్నిచోట్ల వైద్యులను రిలీవ్ చేయలేదన్నారు. అందులో భాగంగానే వైద్య ఆరోగ్యశాఖలో బదిలీలల అంశం సీరియస్ గా తీసుకున్నామని వివరించారు. బదిలీల అంశాన్ని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలుకు పాల్పడితే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 22)**
కంభం పట్టణంలోని రిలీఫ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ తౌసిఫ్ హుస్సేన్, ఎం బి బి ఎస్ ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ జాకీర్ హుస్సేన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నందు 125 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సేవా దృక్పథంతో రాబోవు రోజుల్లో ఇటువంటి వైద్య శిబిరాలను మండలంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని, రోగులకు నాణ్యమైన వైద్యం అందించుటకు తమ ఆసుపత్రి ఎల్ల వేళలా పని చేస్తుందని డాక్టర్ తౌసిఫ్ హుస్సేన్ తెలిపారు. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పేదలకు అందుబాటులో వైద్య సేవలు అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని సూచిస్తూ, సేవా దృక్పథంతో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ తౌసిఫ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నల్లబోతుల రామ్మూర్తి, లయన్స్ క్లబ్ సభ్యుడు మహబూబ్ బేగ్, మాజీ సైనికుడు మస్తాన్ వలి, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

# కావూరి వివాహ వార్షికోత్సవంలో ఎంపీ మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 22)**
హైదరాబాద్ హైటెక్స్‌లో మాజీ కేంద్ర మంత్రి, ఎన్నో పర్యాయాలు ఎంపీ, ప్రముఖ వ్యాపార వేత్త కావూరి సాంబశివరావు 60వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన ఎస్సై నరసింహారావు

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 22) కంభం పట్టణంలో కంభం ఎస్ఐ నరసింహారావు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. కంభం పట్టణం నుంచి ప్రయాణించే పలు వాహనాలను తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని నేరం రుజువు అయిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఒక్కోసారి జరిమానా, జైలు శిక్ష రెండూ పడే అవకాశం ఉందని అలాగే వాహన దారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం నేరమని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతర హాజరైన తెదేపా నాయకులు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 22)
మండలంలోని మల్లపాలెం గ్రామంలో శనగ సుదర్శన్‌రెడ్డి ఆహ్వానం మేరకు పోలేరమ్మ జాతరకి తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు వడ్లమూడి లింగయ్య షేక్ జిలాని ఊట్ల సీతయ్య వెన్న వెంకట్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా చిన్న మూర్తయ్య, మెడికల్ షాప్ కొల్లిపాటి వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, ఆత్మ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నూర్జహాన్ బేగంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 22)
వైసీపీ నాయకురాలు, పొదిలి పట్టణ మాజీ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు శస్త్ర చికిత్స చేయించుకొని కనిగిరిలోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆదివారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు గొలమారి చెన్నారెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

## కోడి పందాల స్థావరం పై ఎస్ఐ మెరుపు దాడి తొమ్మిది మంది పట్టివేత



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జూన్ 22)
మండలంలోని వాగుమడుగు గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న కోడి పందాల పై ఆదివారం ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డికి వచ్చిన సమాచారంతో సిబ్బందితో కలిసి మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్లు, కోడి పందాలలో ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారమే లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

# శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 22)
ఒంగోలు పట్టణంలోని చివుకుల వారి వీధిలో వాసవి క్లబ్ - ఒంగోలు మహిళా విజన్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ నిస్వార్ధ సేవకు ప్రతీక అయినటువంటి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ ఎవరికి ఎటువంటి అవసరం వచ్చిన మేమున్నామంటూ ముందుకు వచ్చి తన సహాయ సహకారాలు అందిస్తుందని, ఐకమత్యానికి ప్రతీక గా నిలుస్తుందని తెలియజేశారు. అలాగే పేద ప్రజలకు ఉపాధి కల్పించడంలో తన వంతు పాత్ర పోషించి, ఆ కుటుంబాలని ఆర్థికంగా నిలబెడుతుందని తెలియజేశారు. వాసవి క్లబ్ తో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని , కొత్తపట్నం పల్లెపాలెం ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలో డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవలలో భాగంగా విద్యార్థులకు, షూస్, బెల్టులు ఇచ్చి ఆ విద్యార్థులని ఎంతగానో ప్రోత్సహించారని, అలాగే చాలా చోట్ల సిమెంట్ బెంచ్ లు బహుకరించారని అలాంటి గొప్ప సేవాభావం ఉన్న వాసవి క్లబ్ వారితో వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్ అధ్యక్షులు కారం శెట్టి వెంకట సునీత గారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు డాన్ టు డస్క్ ఇంచార్జ్ సిద్ధ సూర్యప్రకాష్ రావు గారి ఆదేశాల మేరకు డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవలలో భాగంగా ఈ వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ సమాజసేవకు ఎల్లప్పుడూ ముందుగా ఉంటుందని తెలియజేశారు ఈ వైద్య శిబిరానికి సహకారం అందించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చాపల వంశీకృష్ణ గారు మరియు డాక్టర్ చాపల శాంతకుమారి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 170 మంది రోగులు వైద్య సలహాలు పొందారు. వీరికి ఉచితంగా బిపీ, షుగర్, హెచ్‌బిఏ1సి, హెచ్.బి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష (బిఎండి), ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష(పిఎఫ్‌టి), యూరిక్ ఆసిడ్ ,పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడును అని తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ పువ్వాడ నారాయణ, ఐఈసి గార్లపాటి బ్రహ్మానందం, రీజినల్ చైర్మన్ చలువాది సత్యనారాయణ, అచ్యుతా శ్రీనివాసరావు (ఐపిసి), వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్ సెక్రటరీ ఆత్మకూరి శ్రావ్య, ట్రెజరర్ మాడిశెట్టి భవాని, అరవింద లక్ష్మి, చలువాది కవితా రాణి, చక్క ప్రవీణ, వాసవి క్లబ్ సభ్యులు బద్రీ నారాయణ, దాచేపల్లి రవి, ఏ సాయి సిద్ధు, దేవతి రవికుమార్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ లబ్ది రాష్ట్రంలో టాప్3లో వినుకొండ నియోజకవర్గం

### 43 మంది లబ్దిదారులకు రూ.55.62 లక్షల విలువైన చెక్కులు అందజేత

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 22)
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితుల్ని ఆదుకుంటున్న జాబితాలో వినుకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్3 లో నిలుస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గడిచిన ఏడాదిలోనే వినుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 556 మంది బాధితులకు 3 కోట్ల 86 లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం ఒక రికార్డు అన్న ఆయన అందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేస్తున్నామన్నారు. ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుకున్న ప్రతిఒక్కరు ఆరోగ్యం బాగుపడాలని, ఆ కుటుంబాలు ఆనందంగా ఉండాలన్నదే తమ ఆకాంక్షగా పేర్కొన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో ఆదివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మరికొంతమందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు రూ.55.62 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ గతంలో ఎప్పుడూ ఈ విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చింది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, సీఎంఆర్ఎఫ్‌ను మరింత బలోపేతం చేసి పారదర్శకంగా, సమర్థంగా అర్హులైన వారికే చెక్కులు అందిస్తున్నామని, ప్రతి రూపాయి సరైన వ్యక్తికి చేరేలా మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయించడంతో పాటు ఆరోగ్య శ్రీ పరిధిలోకి రానివి, అదనంగా అయ్యే ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల కూడా వేలాదిమందికి సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తున్నామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రధానమంత్రి మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని సర్వశక్తులు ఒడ్డి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.







# కూటమి ప్రభుత్వం మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది: జగన్

ఏపీ ప్రభుత్వం మరో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని జగన్ ఆరోపణ

జూన్ 24న ఏపీఎండీసీ ద్వారా బాండ్ల జారీకి ప్రయత్నాలు చేస్తోందని వెల్లడి

రాష్ట్ర సంచిత నిధికి ప్రైవేటు వ్యక్తులకు అనుమతిస్తున్నారని విమర్శ

ఏపీఎండీసీ భవిష్యత్ రాబడులు, ఖనిజ సంపద తాకట్టు పెడుతున్నారన్న జగన్

హైకోర్టులో కేసు విచారణలో ఉండగా బాండ్ల జారీ అనుచితమని వ్యాఖ్య

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 22)**



ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరోసారి భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) ద్వారా జూన్ 24న నిబంధనలకు విరుద్ధంగా, మునుపెన్నడూ లేని విధంగా నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్సీడీ) రూపంలో బాండ్ల జారీకి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తుతూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం లేకుండా రాష్ట్ర ఖజానా నుంచి నిధుల ఉపసంహరణకు వీలు కల్పిస్తూ, ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంచిత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ది స్టేట్)ని అందుబాటులోకి తెస్తున్నారని జగన్ ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర సంచిత నిధిని హామీగా చూపి ఏపీఎండీసీ రుణాలు సేకరించడానికి అనుమతించడం ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఏపీఎండీసీకి భవిష్యత్తులో వచ్చే ఆదాయం మొత్తంపైనా బాండ్ హోల్డర్లకు ప్రత్యేక హక్కు కల్పించారని, దీనికి అదనంగా సుమారు రూ.1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఖనిజ సంపదను కూడా ఎన్సీడీ బాండ్ హోల్డర్లకు తాకట్టు పెడుతున్నారని జగన్ ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, దీనిని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం ప్రతివాదులందరికీ కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు కూడా జారీ చేసిందని జగన్ గుర్తు చేశారు. విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పుడు, ప్రభుత్వం ఏపీఎండీసీని బాండ్ల జారీకి అనుమతించడం ఎంతమాత్రం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. "రాష్ట్ర భవిష్యత్తును, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం వ్యవహరించడం తీవ్ర విచారకరం" అంటూ వైసీపీ అధినేత జగన్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# ఇరాన్ నుంచి ఢిల్లీ చేరుకున్న మరో 311 మంది భారతీయులు



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం

ఇరాన్ లో పెద్ద సంఖ్యలో భారతీయులు

వారిని తరలించేందుకు 'ఆపరేషన్ సింధు' చేపట్టిన కేంద్రం

ఇప్పటివరకు 1,428 మంది తరలింపు

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**

యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' ముమ్మరంగా కొనసాగుతోంది. అమెరికా బాంబర్ విమానాలు ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై దాడులు చేయడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ క్లిష్ట పరిస్థితుల నడుమ, తాజాగా మరో 311 మంది భారతీయులు ఇరాన్‌లోని మషద్ నగరం నుంచి ప్రత్యేక విమానంలో దేశ రాజధాని ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నారు.

ఈ తరలింపు వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆదివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. జూన్ 22వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు మషద్ నుంచి ప్రత్యేక విమానంలో 311 మంది భారతీయ పౌరులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. దీంతో ఇరాన్ నుంచి ఇప్పటివరకు మొత్తం 1,428 మంది భారతీయులను సురక్షితంగా తరలించగలిగాం" అని ఆయన తన ప్రకటనలో తెలిపారు.

గల్ఫ్ దేశమైన ఇరాన్ నుంచి తరలిస్తున్న వారిలో కశ్మీరీ విద్యార్థులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. సంఘర్షణలమయమైన ప్రాంతం నుంచి విద్యార్థులను సురక్షితంగా తీసుకువస్తున్నందుకు జమ్మూకశ్మీర్ విద్యార్థుల సంఘం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. "ఇరాన్‌లోని మషద్ నుంచి 200 మంది కశ్మీరీ విద్యార్థులతో సహా 280 మందికి పైగా భారతీయ విద్యార్థులతో మహాన్ ఎయిర్ విమానం (%ఇ50071జు%) ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆందోళనతో ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఇది గొప్ప ఉపశమనం కలిగించే క్షణం" అని జమ్మూకశ్మీర్ విద్యార్థుల సంఘం ఎక్స్ లో పేర్కొంది. "మా విద్యార్థులను మషద్ నుంచి సురక్షితంగా తరలించడంలో తక్షణమే స్పందించి, అవిశ్రాంతంగా సమన్వయం చేసి, మద్దతు అందించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ప్రభుత్వ అధికారులకు, ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ కృషే మా విద్యార్థులను ఇంటికి చేర్చింది" అని ఆ సంఘం హర్షం వ్యక్తం చేసింది.

# అమెరికా దాడుల ఎఫెక్ట్... రష్యా వెళ్లి పుతిన్ ను కలవనున్న ఇరాన్ విదేశాంగ మంత్రి

ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులు

తీవ్రంగా స్పందించిన ఇరాన్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**



ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలైన ఇస్ఫహాన్, నతాంజ్, మరియు ఫోర్డోలపై అమెరికా సైనిక దాడులు జరిగాయన్న వార్తల నేపథ్యంలో, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో అంతర్జాతీయ మద్దతు కూడగట్టే వ్యూహంలో భాగంగా, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అత్యవసర చర్చల నిమిత్తం మాస్కో వెళ్లాలని నిర్ణయించారు. "ఈ రోజు మధ్యాహ్నం నేను మాస్కోకు పయనమవుతున్నాను. రేపు ఉదయం (సోమవారం) రష్యా అధ్యక్షుడితో కీలక అంశాలపై లోతైన సంప్రదింపులు జరుపుతాను," అని అరఘ్చి ఆదివారం రష్యా ప్రభుత్వ మీడియాకు వెల్లడించారు. ఈ భేటీ ద్వారా అమెరికా చర్యల ప్రభావాన్ని అంచనా వేయడం, రష్యా యొక్క వ్యూహాత్మక మద్దతును పొందడం ఇరాన్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

ఈ పరిణామాలపై రష్యా మాజీ అధ్యక్షుడు, పుతిన్ సన్నిహితుడు దిమిత్రి మెద్వెదేవ్ ఘాటుగా స్పందించారు. అమెరికా దాడులు విఫలమయ్యాయని, ఇవి ఇరాన్ అణు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసే అవకాశముందని, కొన్ని దేశాలు ఇరాన్‌కు నేరుగా అణు వార్‌హెడ్‌లను అందించేందుకు సిద్ధంగా ఉన్నాయంటూ ఆయన చేసిన సంచలన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో... ఇరాన్-రష్యా దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం ఇప్పుడు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. "మేము ఎల్లప్పుడూ ఒకరితో ఒకరం సంప్రదింపులు జరుపుకుంటాము మరియు మా వైఖరులను సమన్వయం చేసుకుంటాము" అని అరాఘ్చి పేర్కొనడం ఈ బంధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. ఇరాన్‌పై ఒత్తిడి పెరుగుతున్న వేళ, మాస్కో నుంచి లభించే దౌత్య, సైనిక మద్దతు టెహ్రాన్‌కు అత్యంత కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్చల ఫలితం, ప్రాంతీయ భౌగోళిక రాజకీయాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# 'జీవనాడి'ని మూసివేస్తే.. భారత 'చమురు'పై ప్రభావం?



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**

ఇరాన్‌లోనిమూడు అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో అత్యంత కీలక చోక్‌పాయింట్‌గా ఉన్న హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవచ్చన్న ఆందోళనలు మరోసారి మొదలయ్యాయి. అంతర్జాతీయ చమురు వ్యాపారానికి జీవనాడిగా ఉన్న ఈ జలసంధి.. భారత్ చమురు దిగుమతులకూ అత్యంత ముఖ్యమైంది. తాజా పరిణామాల వేళ దీన్ని మూసివేస్తే భారత దిగుమతులపై ఏమేర ప్రభావం చూపనుందనే అంశం చర్చనీయాంశమైంది.

ముడిచమురు దిగుమతుల్లో ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్న భారత్ నిత్యం 5.5 మిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నట్లు అంచనా. ఇందులో 2 మిలియన్లు హర్మూజ్‌నుంచే సరఫరా అవుతుంది. అయితే, అమెరికా దాడుల నేపథ్యంలో ఒకవేళ హర్మూజ్‌ను ఇరాన్ మూసివేసినప్పటికీ.. భారత దిగుమతులపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని తెలుస్తోంది. పశ్చిమాసియా నుంచే కాకుండా రష్యా, అమెరికా, బ్రెజిల్‌ల నుంచి భారత్ ముడి చమురు దిగుమతి చేసుకోవడమే ఇందుకు కారణంగా నిపుణులు చెబుతున్నారు. అయితే, ధరలు మాత్రం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**రష్యా నుంచి భారీగా..**

ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టిన తర్వాత రష్యా నుంచి భారత్ భారీ స్థాయిలో (డిస్కౌంట్ లభిస్తుండటంతో) ముడిచమురు దిగుమతి చేసుకుంటోంది. మే నెలలో రష్యా నుంచి 1.96 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకోగా.. జూన్‌లో 2-2.2 మిలియన్ బ్యారెళ్ల (%లీచీఖీ%) చమురు దిగుమతి చేసుకోవచ్చని అంచనా. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్‌ల నుంచి దిగుమతి చేసుకునే దానికంటే ఎక్కువ. అంతేకాదు గత రెండేళ్లలో ఈస్థాయిలో ఇక్కడ నుంచి తీసుకోవడం ఇదే తొలిసారి. ఇదే సమయంలో అమెరికా నుంచి కూడా భారీగా పెరిగినట్లు అంచనా.

**ధరలపై ప్రభావం..**

రష్యా నుంచి దిగుమతులకు హర్మూజ్ జలసంధితో సంబంధం లేకుండా సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గాల్లో సరఫరా అవుతుంది. అమెరికా, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నాయి. గ్యాస్ విషయానికొస్తే.. భారత్‌కు ఖతార్ ప్రధాన సరఫరాదారుగా ఉంది. ఆస్ట్రేలియా, రష్యా, అమెరికాల నుంచి వచ్చే ద్రవరూప సహజవాయువు (%ఉశ్రీస్త్ర%) సరఫరాకు ఈ జలసంధితో సంబంధం లేదు. అయితే, పశ్చిమాసియాలో తాజా పరిణామాల వల్ల ముడిచమురు ధరలు మాత్రం పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ప్రపంచ జీవనాడి..**

హర్మూజ్ జలసంధి పర్షియన్ గల్ఫ్‌ను- గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రాలతో కలుపుతుంది. చాలా ఇరుకైన జలసంధి ఇది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన చోక్‌పాయింట్. అత్యంత ఇరుకుగా ఉండే ఈ జలసంధి వెడల్పు 33 కి.మీ. సౌదీ, ఇరాక్, యూఏఈ, ఖతార్, ఇరాన్, కువైట్, బహ్రెయిన్ దేశాలు ఈ మార్గం నుంచే ముడిచమురును ఎగుమతి చేయాల్సి ఉంటుంది. ప్రపంచ వాణిజ్యం, ఇంధన భద్రతకు కీలకమైన ఈ జలసంధి మార్గాన్ని సురక్షితంగా ఉంచేందుకు అమెరికా, ఫ్రాన్స్, చైనా లాంటి దేశాలు నౌకాదళాలను అక్కడ మోహరిస్తుంటాయి. యూఎస్ ఇంధన సమాచార పాలనావిభాగం (%జూ।జు%) ప్రకారం.. 2024లో ఇక్కడ నుంచి నిత్యం 20.3 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురు, 290 మిలియన్ క్యుబిక్ మీటర్ల ఎల్ఎన్‌జీ సరఫరా జరిగింది.

# యుద్ధాలతో ఆర్థిక విధ్వంసం

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 22)**




"ప్రస్తుతం ప్రపంచంలోని 97 దేశాలు ఏదో ఒకరకమైన సంఘర్షణల చట్రంలో చిక్కుకున్నాయి. వీటి కారణంగా 9.5 కోట్ల మంది శరణార్థులుగా మారారు. దాదాపు 16 దేశాల్లో 5 శాతానికిపైగా జనాభా బలవంతంగా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వచ్చింది. లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గత 17 ఏళ్లలో అంతర్యుద్ధాల కారణంగా మరణాలు 475% పెరిగాయి. 2018తో పోల్చితే ప్రపంచంలో ప్రస్తుతం ప్రశాంతత తక్కువగా ఉంది. యుద్ధాలు, అంతర్యుద్ధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తున్నాయి. 2023లో 1.91 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం జరిగింది. ఇది అంతర్జాతీయ జీడీపీలో 13.5%. అంటే భూమి మీద ఉన్న ప్రతి మనిషికి 2,380 డాలర్ల(రూ. 2.06 లక్షలు) నష్టం వాటిల్లింది. ఏకంగా 86 దేశాలు సైన్యంపై చేస్తున్న ఖర్చులను పెంచుకున్నాయి. ఈ పరిస్థితులన్నీ చూస్తుంటే త్వరలో మరో అతిపెద్ద సంఘర్షణ తలెత్తే ప్రమాదముంది" అని గ్లోబల్ పీస్ ఇండెక్స్(జీపీఐ)-2024 ప్రపంచాన్ని హెచ్చరించింది.

**భారత్‌కు 144వ ర్యాంకు**

సిడ్నీ కేంద్రంగా పనిచేస్తున్న ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ (ఐఈపీ) అనే స్వచ్ఛంద సంస్థ సామాజిక భద్రత, స్థానిక-అంతర్జాతీయ సంఘర్షణలు, సైనికీకరణ తదితర 26 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని 163 దేశాల గ్లోబల్ పీస్ ఇండెక్స్(జీపీఐ)-2024ను రూపొందించింది. దాని ప్రకారం... ప్రపంచంలోనే అత్యంత శాంతియుత దేశంగా ఐస్‌లాండ్ మొదటి స్థానంలో ఉండగా... ఐర్లాండ్, ఆస్ట్రియా, న్యూజీలాండ్, సింగపూర్, స్విట్జర్లాండ్, పోర్చుగల్, డెన్మార్క్, స్లోవేనియా, మలేసియాలు తర్వాతి పది స్థానాల్లో నిలిచాయి. టాప్-10లో అత్యధిక దేశాలున్న ఐరోపా ప్రపంచంలోనే శాంతియుత ప్రాంతంగా నిలిచింది. ఎల్‌సాల్విడార్, యూఏఈ, నికరాగువా, గ్రీస్ దేశాలు శాంతిసూచీలో మెరుగైన పనితీరు కనబరిచాయి. ఈ జాబితాలో జపాన్ 17, బ్రిటన్ 34, భారత్ 144, భూటాన్ 21, నేపాల్ 80, చైనా 88, శ్రీలంక 100, అమెరికా 132, పాకిస్థాన్ 140 స్థానాల్లో నిలిచాయి. గాజా సంఘర్షణ అంతర్జాతీయ శాంతిపై తీవ్ర ప్రభావం చూపింది. ఇజ్రాయెల్, పాలస్తీనాలు ప్రపంచ శాంతిని దిగజారుస్తున్న తొలి, నాలుగో దేశాలుగా నిలిచాయి.

**2022లో రెండు లక్షల మరణాలు**

ఐదేళ్లలో ప్రపంచంలోని దాదాపు 100 దేశాలు బాహ్య ఘర్షణల్లో పాల్గొనడంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. ముఖ్యంగా ఒక్క 2022లోనే ఏకంగా రెండు లక్షలకు పైగా మరణాలు సంభవించాయి. రువాండా నరమేధం(1994) తర్వాత ఘర్షణల్లో అధిక సంఖ్యల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయింది ఈ సంవత్సరమే. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో 1,200 మంది మరణిస్తే, గాజాలో ఇజ్రాయెల్ కొనసాగించిన విధ్వంసంతో లక్ష మందికిపైగా మృత్యువాత పడ్డారు.



# క్యారట్‌తో మెరిసే చర్మం..

క్యారట్.. ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణలోనూ ఎంతగానో ఉపకరిస్తుంది. వీటితో వార్ధక్యాన్ని నివారించే, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చే రకరకాల ఫేస్‌ప్యాక్స్, మాస్క్లు కూడా చేసుకోవచ్చు. ఇన్ని మంచి సుగుణాలు క్యారట్ సొంతం కాబట్టే చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. పైగా ఇంట్లో సులభంగా లభించేదే కాబట్టి అందుబాటు బడ్జెట్‌లోనే కాంతులీనే చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు.

**మేకప్‌కి ముందు!**

మనం వేసుకునే మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండాలంటే చర్మంలో తేమ శాతం బాగుండాలి. అందుకే మేకప్ వేసుకోవడానికి ముందు అరటేబుల్ స్పూన్ క్యారట్ జ్యూస్‌కి, అరటేబుల్ స్పూన్ కమలారసం జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో ముఖానికి 10 నిమిషాల పాటు మృదువుగా మర్దన చేయాలి. తర్వాత నీటితో కడిగేసుకోవాలి. ఇలా చేసిన తర్వాత మేకప్ వేసుకుంటే ఆ ప్రభావం ఎక్కువసేపు కనిపిస్తుంది.

**పిగ్మెంటేషన్ సమస్యకూ..**

మీరు పిగ్మెంటేషన్ సమస్యతో సతమతమవుతున్నారా? అయితే ఈ ప్యాక్ ప్రయత్నించి చూడండి..


కావాల్సినవి: క్యారట్ జ్యూస్- 2 టేబుల్‌స్పూన్స్ , ఓట్స్ పౌడర్- 1 టేబుల్‌స్పూన్, పసుపు- తగినంత , చక్కెర- 1 టేబుల్‌స్పూన్

తయారీ:ముందుగా క్యారట్‌ని తరిగి గ్రైండ్ చేసి జ్యూస్ సిద్ధం చేసుకోవాలి. ఇప్పుడు ఆ జ్యూస్‌కి ఓట్స్ పౌడర్‌ని జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం మెత్తని పేస్ట్‌లా అయ్యాక దానికి కాస్త పసుపు, పంచదార జత చేయండి. బాగా మిక్స్ చేశాక ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని మృదువుగా మర్దన చేయాలి. 20 నిమిషాల తర్వాత నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. పసుపు మేని ఛాయని మెరుగుపరిస్తే, క్యారట్ జ్యూస్ చర్మం కాంతులీనడానికి సహాయపడుతుంది. పంచదార, ఓట్స్ పౌడర్ స్క్రబ్‌లా పనిచేస్తాయి.

# మీది జిడ్డు చర్మమా?

జిడ్డు చర్మతత్వంతో చాలామంది అసౌకర్యానికి గురవుతుంటారు. కానీ ఈ రకమైన చర్మతత్వం ఆరోగ్యకరమైనదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ తరహా చర్మతత్వం ఉన్నవారు ఎప్పుడూ తమ చర్మం పొడిగా ఉండేలా చూసుకోవాలని ఆరాటపడుతుంటారు. ఈ క్రమంలోనే జిడ్డును తగ్గించే క్రీములు వాడడం, పౌడర్ సాయంతో చర్మం పొడిగా కనిపించేలా చేయడం.. వంటివి చేస్తుంటారు. కానీ దీనివల్ల తమ సమస్యను వారు మరింత పెంచుకుంటున్నట్లే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో జిడ్డు చర్మతత్వం కలిగిన వారికి ఉండే కొన్ని అపోహలు, వాటి వెనకున్న వాస్తవాలేంటో తెలుసుకుందాం రండి..

**సన్‌స్క్రీన్ అవసరమే...** 'అసలే చర్మం జిడ్డుగా ఉంది... దీనికి తోడు సన్‌స్క్రీన్ రాసుకుంటే ఇంకా జిడ్డుగా తయారవుతుంద'ని కొంతమంది సన్‌స్క్రీన్ రాసుకోవడం మానేస్తారు. కానీ ఇది సరికాదు. ఎందుకంటే మన చర్మానికి



విటమిన్ 'డి' అందాలంటే శరీరానికి ఎండ తగలాలి. సన్‌స్క్రీన్‌కి దూరంగా ఉంటే సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా చర్మంపై పడుతుంది. తద్వారా చర్మం నల్లబడడం, ముడతలు పడడం వంటి సమస్యలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ఇది అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా అడ్డుగోడగా నిలుస్తుంది.

**మాయిశ్చరైజర్ మానద్దు!**

జిడ్డు చర్మం ఉన్న వారిలో చాలామంది తమ చర్మం సహజసిద్ధమైన నూనెల్ని ఉత్పత్తి చేస్తున్నప్పుడు బయటి నుంచి మాయిశ్చరైజర్ అందించాల్సిన అవసరమేముందని అనుకుంటారు. కానీ ఇది పొరపాటు! ఎలాంటి చర్మానికైనా మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి. అయితే ఆయిలీ స్కిన్ ఉన్నవారు మాత్రం ఆయిల్ బేస్డ్ కాకుండా నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఇది అప్లై చేయడానికి ముందుగా టోనర్‌తో చర్మాన్ని శుభ్రపర్చుకుని ఆ తర్వాత మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. దీనివల్ల చర్మానికి తగిన పోషణ అందడమే కాదు.. జిడ్డుగా కనిపించకుండానూ ఉంటుంది.

**పౌడర్‌తో సమస్యే!** జిడ్డు చర్మతత్వం ఉన్న వారు తమ చర్మం ఉత్పత్తి చేసే అధిక నూనెల్ని పౌడర్‌తో కవర్ చేసుకోవాలనుకుంటారు. అయితే దీనివల్ల సమస్యకు తాత్కాలిక పరిష్కారం దొరికినా.. ఈ పౌడర్ చర్మ రంధ్రాలను మూసేయడం వల్ల మొటిమల సమస్య తలెత్తుతుంది. చర్మం మరింత జిడ్డుగా మారుతుంది. అందుకే పౌడర్‌ని ఉపయోగించడం కంటే సహజమైన ఉత్పత్తులను ఉపయోగించి జిడ్డుదనాన్ని కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

# గోళ్ల రంగు సీక్రెట్ ఇదే

సింపుల్‌గా కనిపించాలనుకునే అమ్మాయిలైనా సరే... గోళ్లకి రంగు వేయడం మానరు. అంతలా అది మన స్టైలింగ్‌లో భాగమైంది మరి. అయితే, ఇది వేసుకునేటప్పుడు మంచిదా, కాదా అన్న బోలెడు సందేహాలొస్తుంటాయి కదా... అందుకు నిపుణులు ఏం చెబుతున్నారంటే... మామూలుగా మనం వేసుకునే గోళ్లరంగు గోటికి నష్టాన్ని ఏమీ కలిగించదట. కానీ, కొన్ని ముదురు రంగుల ఎంపిక విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలట. ఎందుకంటే, ఇవి గోటి పైపొరను దెబ్బతీస్తాయి. అంతేకాదు, నెయిల్‌పాలిష్ ఎక్కువ రోజులు ఉంచుకోవటం వల్ల గోళ్లు ఎండిపోయే ప్రమాదం ఉందట. దానివల్ల 'కెరటిన్ గ్ర్యాన్యులేషన్స్' అనే తెల్లని సుద్ద ప్యాచ్‌లు గోటిపై ఏర్పడతాయి. ఇవి కాలి బొటనవేలిపై పెయింట్ వేసినప్పుడు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఇవిరాకుండా ఉండాలంటే ముందు గోరుపై బేస్‌కోట్ వేసి, ఆ తరవాత మాత్రమే పెయింట్ చేయాలట. మాయిశ్చరైజర్‌తో గోళ్లకి మర్దన చేయటం వల్ల కూడా ఈ తెల్లమచ్చలు రాకుండా చూసుకోవచ్చట. అంతేకాదు, నెయిల్ పాలిష్ తొలగించే విధానం కూడా గోళ్లను దెబ్బతీసే ఆస్కారం ఉందట. గట్టిగా రుద్దడం, గీరటం వల్ల పొరలు

రాలిపోయి గోళ్లు పల్చబడతాయట. అంతేకాదు, అసిటోన్ కలిగిన నెయిల్ పాలిష్ రిమూవర్లు వాడకం వల్ల కూడా గోళ్లు తేమకోల్పోయి, విరిగిపోతాయట. జెల్ మానిక్యూర్‌కీ దూరంగా ఉండాలట. వీటితోపాటు... మీ నెయిల్ పాలిష్ తొలగించిన ప్రతిసారీ, గోళ్లను చెక్ చేసుకోవటం మర్చిపోవద్దు. నల్లటి గీతలు, చీలికలు, నొప్పి వంటివి ఉన్నాయేమో ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఇవి చర్మ క్యాన్సర్‌కూ దారితీయొచ్చుట. మందంగా, చిరిగిన, పసుపు, లేదా ఆకారం తప్పిన గోర్లు ఫంగల్ ఇన్ఫెక్షన్లను సూచిస్తాయి. గోళ్లచుట్టూ ఎంపు లేదా గాయం ఉంటే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వచ్చినట్లు. కాబట్టి, వీటన్నింటినీ గమనించుకుంటూ ఉంటే గోళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతోపాటు అందంగానూ ఉంచుకోవచ్చుట.





బరువు తగ్గాలనుకునేవారి మొదటి ఎంపికలో గ్రీన్ టీ తప్పక ఉంటుంది కదా!

# గ్రీన్ టీ... ఎప్పుడంటే!

దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు బరువుని తగ్గించడమే కాదు, మంచి ఆరోగ్యాన్నిస్తాయి. మెదడు పనితీరునీ మెరుగుపరుస్తాయి. గుండెజబ్బుల్నీ తగ్గిస్తాయి.బరువు తగ్గాలనుకునేవారి మొదటి ఎంపికలో గ్రీన్ టీ తప్పక ఉంటుంది కదా! దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు బరువుని తగ్గించడమే కాదు, మంచి ఆరోగ్యాన్నిస్తాయి. మెదడు పనితీరునీ మెరుగుపరుస్తాయి. గుండెజబ్బుల్నీ తగ్గిస్తాయి. అయితే దీనివల్ల వచ్చే ప్రయోజనాలు రెట్టింపు అవ్వాలంటే మాత్రం ఈ టీ తాగే వేళలూ ముఖ్యమంటున్నారు నిపుణులు.సెలెబ్రిటీల నుంచి డైటీషియన్ల వరకూ చాలామంది గ్రీన్‌టీని రోజూ తీసుకుంటారు. ఇది రీఫ్రెష్ చేయడంతోపాటు శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. అధికమొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల జీవక్రియా వేగం పెరుగుతుంది. కొవ్వు కరిగి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇన్ని ప్రయోజనాలున్న గ్రీన్‌టీ సరైన సమయంలో తాగితే ఫలితాలు ఇంకా మెరుగ్గా ఉంటాయని ఓ అధ్యయనంలో వెల్లడయింది. రోజు ప్రారంభంలో తీసుకుంటే శరీరానికి కావాల్సిన శక్తిని అందించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. కొంతమంది వ్యాయామాల తర్వాత దీన్ని తాగడానికి ఇష్టపడతారు. కానీ, కసరత్తులకు ముందు తీసుకుంటేనే మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇది తాగిన తర్వాత ఎక్స్‌ర్‌సైజ్‌లు చేస్తే ఎక్కువ మొత్తంలో కొవ్వు కరుగుతుందట. భోజనం తర్వాత తాగాలంటే మాత్రం గంట ఆగాల్సిందే. లేదంటే తిన్న ఆహారం ఆలస్యంగా జీర్ణం అవుతుంది. రాత్రి సమయంలో గ్రీన్ టీ తాగకపోవటమే మేలు. ఇందులో ఉండే కెఫీన్ నిద్రకు ఆటంకం కలిగిస్తుంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com